*బౌధగా - ప్రార్థనా మందిరం వెలుతురులో మెరుస్తున్న మెట్లు క్రిందికి దిగుతున్నాను నేను. ఎవరో నా ప్రక్క - దూరంగా మరో వ్యక్తి వస్తున్నట్లున్నాడు.*

# విలువలు

మహమ్మద్ నక్షజుద్దీన్

అతను నన్ను పిలిచేవరకూ గమనించనేలేదు అన్యమనస్కంగా ఉన్న నేను మళ్లీ పిలిచినట్టున్నాడు

''ఎవరు ?'' అన్నాను అసంకల్పితంగానే

''మిమ్మల్నే బాబూ !'' అంటూ నావైపే కదలి వస్తున్నాడు — మా యిద్దరి మధ్యా కొన్ని మెట్లు యింకా అడ్డంగా ఉన్నయ్ అతను నాకు చేరువవుతున్నకొద్దీ లతని రూపురేఖలు నాకు స్పష్టమవసాగినయ్

అతను ఓ శతవృద్ధుడు వెన్నెల్లా తెల్లగా ఉన్న గడ్డం — గాలిపాటుకు పెనుతుఫానులో చిందర వందరగా పరిగెత్తుతున్నట్టున్న మేఘాల్లాంటి తెల్లటి తలనీలాలు వయసుకు మించిన భారం అతని నడుమును శాశ్వితంగా వంచివేసినా, భూభారాన్నంతా తనే మోస్తున్నట్టుగా అడుగులు బరువుగా వేస్తూ నన్ను సమీపించాడు ''ఏం కావాలి ?'' బిచ్చగాడేమోనని అనుమానంతో నిర్లక్ష్యంగా అడిగాను

ఇంకా దగ్గరగా వచ్చి నన్ను ఏదో చదువుతున్నట్టు పరికిస్తున్నాడు అనాలోచితంగా నేనూ అతన్ని చూచాను — పాపం ఓ కాలు లేనట్టుంది — పడిపోకుండా చంకలో ఊతగా ఓ పాత కర్రను పెట్టుకున్నట్టున్నాడు — అతని ముఖం ముడతల్లో విధి వ్రాసిన పిచ్చిగీతలు స్పష్టంగా కనిపిస్తున్నట్టున్నాయ్ కంటి చూపు సరిగా ఆనకపోయినా— ఆ చూపులోనే ఏదో పోగొట్టుకున్న వస్తువు వెతుకుతున్నట్లున్న జిజ్ఞాస, వయసు శరీరాన్ని జయించినా ఆత్మబలంతో ప్రపంచాన్ని జయించాలన్న పట్టుదల మూర్తీభవించినట్టుంది అతని వాలకం ''ఏం కావాలి ?'' మళ్లీ అడిగాను అప్పుడే గుర్తొచ్చింది

అతన్ని చాలాసార్లు ఆ ప్రాంతంలోనే అక్కడికి వచ్చినప్పుడల్లా చూశాను

''నన్ను మీ రెరగరు బాబూ !'' అన్నాడు ఎంతో ఆప్యాయతగా

''నన్ను నువ్వెరుగుదువా ?'' ఎదురు ప్రశ్న వేశాను కొంచెం విసుగ్గా

''ఆ ! మీరు యీ ప్రాంతాలకి వచ్చినప్పుడల్లా యిక్కడి పురాతన ఉద్గ్రంధాల కోసం మీరు చేస్తున్న ప్రయత్నం !'' అన్నాడు కొంచెం బాధగా

''ఎలా తెలుసు !''

''మీరు దైవ ప్రార్థనానంతరం — అందరిలా— భోగభాగ్యాలు కావాలి — సంపదా అధికారం కావాలి — ఆలుబిడ్డలు కావాలని ప్రార్థించటంలేదు — మీరు నమాజు పూర్తిచేసిన తరువాత దేవుడికి మీరు విన్నవించుకుంటూన్న మాటలు విన్నాను'' ఆ వృద్ధుడు చెప్పుకు వెళుతున్నట్టున్నాడు అప్పుడే నాకు గుర్తొచ్చింది ఈ వృద్ధుడే, తను నమాజు చేయటానికి మసీదుకి వెళ్లినప్పుడల్లా, అందరిలా, కాకుండా యితనో ప్రత్యేకమైన వ్యక్తిగా కనపడ్డాడు నమాజులో కూర్చోవటం — విల్చోవటం — వంగటం — లాంటివి ఏం లేకుండా నమాజులో ఇతను కూర్చోనే చేస్తున్నాడు నేను యితన్ని చాలాసార్లు చూశాను అయినా ఆ విషయం నాలాగే ఎవ్వరూ పట్టించుకున్నట్లు కనిపించలేదు

అందుకే ఎవరో చెప్పారు ఇతను పిచ్చివాడని ఇతను అందరిలా ఎందుకు ప్రార్థన చేయడో యిప్పుడు అర్థమైంది

''మీరు ప్రపంచ పర్యటనలు చేస్తూ — సర్వమానవ సమానత్వం బోధిస్తున్న తహా తత్వవేత్తలని నాకు తెలుసు బాబూ ! కానీ, మీరు ఇంకా ఏం కోరి ఆ గ్రంథాన్ని కోరుతున్నారో అనూహ్యం'' అన్నాడు వృద్ధుడు

''ఏ గ్రంథం ?'' అర్థంకాక అనుమానంగా అడిగాను

''నూర్ — అదే — వెలుగు''

''నూర్ — నూర్ ! యీ గ్రంథాన్ని గురించి మీరు విన్నారా ? ఇది మా నాన్నగారు, ఆయన లవపానదశలో కూడా ఈ గ్రంధం లభ్యమైతే ప్రయత్నించి సంపాదించమన్న గ్రంధం ఇది అన్ని మతాలూ నిరసించ నిషేధించిన గ్రంథం అటువంటి గ్రంథాన్ని గురించి మీకు తెలుసా ?'' నమ్మలేనట్టు అరచాను

ఇంతలో ఇతన్ని గురించి నేను తెలుసుకున్న విషయం — 'ఇతను పిచ్చివాడు !' గుర్తొచ్చింది

''నువ్వు ఇన్నాళ్లుగా వెతుకుతున్నదీ — అహర్నిశలు తపించిపోతున్నది — సర్వమానవ సమానత్వం బోధించటానికి సహకరించేదీ అని నువ్వనుకుంటున్న గ్రంథం నీకు కావాలా బాబూ !'' అడిగాడు నా ముఖకవళికల్ని నిశితంగా పరిశీలిస్తున్న ఆ వృద్ధుడు

''వౌదూదీ తన జీవితమంతా ధారపోసి, అనేక దేశాలు తిరిగి — అనేక భాషలు అధ్యయనంచేసి — అతి పురాతన సంస్కృత, అరబిక్, పారసీక భాషా మత గ్రంథాలతో పాటు గ్రీక్, లాటిన్ భాషల్లో వున్న అన్ని ప్రాచీన మత గ్రంథాలు కాచి వడపోసి— మతం పేరిట మనిషి సాగిస్తున్న దారుణ కృత్యాలను నిరసిస్తూ, స్వార్థంతో మానవుల మధ్య మతం పేరుతో కులం పేరుతో నైసర్గిక భేదాల రూపంలో ఏర్పడ్డ హెచ్చుతగ్గులని రూపుమాపాలని — సర్వమానవ సమానత్వం రావాలని — విశ్వకళ్యాణం జరగాలని కలలుకని సృష్టించిన మహోద్గ్రంధం — ఆ 'నూర్' ! అది లభించటం — అది చదివి తరించి మానవాళికి మార్గదర్శకం కావటంకంటే ఏ



నిషై నా కోరుకునేది ఏముంటుంది ?'' ఏదో ానకంలో ఉన్మాదిగా ఓ చిన్న ఉపన్యాసం యిచ్చి స్తున్నాను

''ఈ గ్రంథం నేను నీకివ్వగలను కానీ అసలు ్యయం చెప్ప ''

ఇంకా ఏదో అడగబోతున్నట్టున్నాడు నేను శ్చర్యంగా అడిగాను మధ్యలోనే! ''ఈ గ్రంథం దగ్గరుందా! ఇది నీకెలా లభ్యమయ్యింది? సర్వ ానవ సమానత్వాన్ని, మానవతా వాదాన్ని — ియవాదాన్ని నిరసించిన మూఢాచార పరాయణుల త సజీవ సమాధి చేయబడిన మౌల్వీ మౌదూదీ— యన కుటుంబం — ఆయనతోపాటే కాలి ాడిద అయిన ఆయన గ్రంథ ప్రతులు మీకెలా భ్యమయ్యాయి ?''

ఏదో నేర పరిశోధన చేస్తున్న అధికారిలా శ్నించాను

ఆ వృద్ధుడు ఓ నవ్వు నవ్వాదు అప్పుడు ర్తుకొచ్చింది అతను పిచ్చివాడని

''మీరు కోరె ఆ ఉద్గ్రంథం — కాలగర్భంలో ిసిపోయింది దానితోపాటే దాని సృష్టికర్త — తని కుటుంబం — యిప్పుడు మళ్లీ ఆ గ్రంథం కవేళ మీకు లభ్యమయినా లాభమేమిటి? మీరు ప్పుడూ చూడంది—చదవంది అయిన ఆ గ్రంథం ద మీ కెందుకింత మమకారం, నమ్మకమో ర్థంకావటంలేదు'' అన్నాడు వృద్ధుడు

''మానవాళికి వెలుగు చూపాలనుకున్న మహా త్వవేత్త మూఢ ప్రజల ఛాందస ప్రవృత్తికి లిపశువయ్యాడు వెలుగును కొందరు మూఢులు ాడలేకపోయినా — దాని కాంతి ప్రసారాన్ని క్షణి ంగా కొద్దికాలం ఆపినా, దాని సృష్టికర్తను శ్వితంగా సజీవదహనం చేసినా — ఆ గ్రంథ ాశస్త్యం తగ్గుతుందనుకోవటం అవివేకం మా న్నగారు ప్రపంచ విఖ్యాత తాత్వికవేత్త మౌల్వీ ూక్ — మౌల్వీ మౌదూదీగారి ప్రియశిష్యుడు యన మౌదూదీగారికి ఆ గ్రంథ రచనలో ఎంతో ాయ సహకారాలు అందించారట కానీ విధి క్రించింది మౌదూదీ ఏ ప్రజలకోసం తన ివిత సర్వస్వాన్ని ధారపోశారో — ఏ ప్రజలకు రైన మార్గం చూపాలని జీవితాంతం తపించారో— ప్రజలే ఆయన గ్రంథాలను ప్రభుత్వంచేత షేధించారు — అవి చదివినవారిని, విన్నవారిని ిలివేశారు చివరికి మౌల్వీ మౌదూదీని, యన కుటుంబాన్ని సజీవ సమాధి చేశారు ప్పండి మీరంటున్న గ్రంథం 'నూర్' నిజంగా ి దగ్గరుందా?'' అడిగాను ఆవేదనగా

''ఉంది — అది ఇంతవరకు నా కొక్కడికే లుసు — రా బాబూ!'' అంటూ ముందుకు డిచాడు మంత్రముగ్ధుడిలా నేను అతనివెంట డిచాను

దారిలో ఓ దేవాలయం—మరికొంత దూరంలో ారో చర్చి కనిపించాయి వృద్ధుడు ఎందుకో రెండు చోట్లా కాసేపు ఆగాడు ఎందుకలా ాగాడో అడుగుదామని అనుకుంటుండగానే — ఏదో కటి అలుముకొని ఉన్న సందులు గొందులు గజ ాతగాడులా దాటుతూ ముందుకు కదలుతున్నాడు అంత వృద్ధుడికి ఆ వోపిక — ఆ పట్టుదల ఎలా వచ్చాయో నాకు అనూహ్యంగా ఉంది

దారిలో అడిగాను ఉండబట్టలేక ''ఏమయ్యా నీకు మౌదూదీ తెలుసా!'' అని ఆ మాటలకు బిగ్గరగా నవ్వాడు

''ప్రపంచమంతా అతన్ని మరచిపోయింది — అతను ఎప్పుడో సజీవ సమాధి అయ్యాడు — అతన్ని గురించి నన్ను ఏం అడక్కు — నిజం చెప్పాలంటే నువ్వు చెప్పే ఉద్గ్రంథం అంటేనే నాకు అసహ్యం అది ఎవరైనా అడిగితే యిద్దామని యిన్నాళ్ళుగా ఎదురు చూస్తున్నా ఇంతవరకు దాన్ని అడిగినవారు లేరు ప్రజలంతా నిరసించే గ్రంథం నా దగ్గరుందంటే నన్నూ బ్రతకనివ్వరు నీకు ముందే చెబుతున్నా యీ గ్రంథం నా దగ్గరున్నట్టూ ఎవరికీ చెప్పక తరువాత చింతించి ప్రయోజనం లేదు'' అన్నాడు ఓ యింటి ముందు ఆగుతూ

అది యిల్లు అనేకంటే ఓ శిధిలావస్తలో ఉన్న ఓ పెద్ద పాత నాలుగు చక్రాల గుర్రపు బండీ చక్రాలు లేవు — కేవలం యిరుసు ఆధారంగా నేల మీద పడి ఉంది పై కప్పు లేకపోయినా ఏదో పెద్ద ఓ పాతరేకు దానిమీద యింకా వేళ్ళాడుతూనే ఉంది బండిలో కూర్చునే భాగం చుట్టూ ఓ పాత తడిక— లోపలికి వెళ్లటానికి ఓ పెద్ద కన్నం అదే ఆ యింటి సింహద్వారంలా ఉంది దానికి ఓ పాత పట్టా అడ్డం కట్టి ఉంది

వృద్ధుడు ఆ తెరలాంటి పట్టాను తొలగిస్తూ ఏదో పరకాయ ప్రవేశం చేసే వ్యక్తిలా నా వైపు చూశాడు — నన్నూ తనతో రమ్మనమని

లోపల మిణుకు మిణుకు మంటూ ఓ చిన్న ప్రమిదు తనచుట్టూ ఉన్న చీకటితో వ్యర్థపోరాటం సాగిస్తున్నది

వృద్ధుడు ఎక్కడో మూల ఉన్న పెట్టె తీసిన శబ్దం అయ్యింది ఏదో పాత గుడ్డల దొంతరలో చుట్టిన ఓ గుండ్రటి చిన్న మూట తెచ్చి నా చేతుల్లో ఉంచి ''ఇదిగో యిదే బాబూ — ఇందులోనే ఉంది — మీరు యిన్నాళ్ళుగా ఎదురు చూస్తూ వెతుకుతున్న మీ ఉద్గ్రంథం'' — అంటూ ఆ చిన్న మూటకున్న పొరలు తొలగించసాగాడు

లోపల ఏవో కాగితాలు బాగా జీర్ణావస్థలో ఉన్నట్టున్నయ్

''ఇదేనా బాబూ నువ్వు కావాలన్న గ్రంథం'' అంటూ దీపపు ప్రమిద ఆ కాగితాలకు దగ్గరగా తెచ్చాడ

అప్రయత్నంగా నా చేతులు పచ్చటి ఆ కాగితాలను స్పృశించినయ్ — ఆ కాగితాలమీద అక్షరాలు ముత్యాలు మూటగట్టినట్టు మెరుస్తున్నయ్

మొదటి ప్రకరణ శీర్షిక ఆతురతగా చదివాను మతాలు అడ్డుగోడలు — మతం మానవత — మానవుడులోని కరుడుగట్టిన స్వార్థమే అతనిలోని మానవతా వినాశనానికి నాంది ఇంకా ఎంతో చదవాలని — అప్పుడే అదంతా చదవాలని — ఆ గ్రంథాన్ని నా హస్తగతం చేసుకోవాలని తపన ప్రారంభమయ్యింది పేజీలు తిప్పాను అన్నీ సరైన క్రమంలోనే వున్నయ్ సందేహంలేదు ప్రపంచ ప్రఖ్యాత తత్వవేత్త, అందరి మెప్పులు పొందిన మా నాన్నగారు తను ఆరాధించే మహాగ్రంథం ఇన్నాళ్లకు లభించింది ఆయన చివరి శ్వాస పీల్చేవరకు — ఆయన్ను మించిన ప్రతిభ కనబరచి తండ్రిని మించిన తనయుణ్ణిగా ప్రపంచమంతా నన్నూ మహా తత్వవేత్తగా వేనోళ్ల పొగడుతున్నా — మా నాన్న నాకు ఇచ్చిన అంతిమ సందేశం 'ఈ నూర్ అన్న గ్రంథం లభిస్తుందేమో' ప్రయత్నించమని అది యిన్నాళ్లకు నెరవేరింది

ఈ గ్రంథాన్ని ఎలాగైనా హస్తగతం చేసుకొని పేరు మార్చి ఇది నేను వ్రాసిన గ్రంథంగా ప్రచారం చేసుకున్నా ఎవరూ అనుమానించరు దీన్ని ప్రపంచ భాషల్లోకి అనువదింపజేసి రచయితగా ఆ హక్కులు అమ్ముకున్నా కోట్లు సంపాదించ

## 'రమ్మీ'!

••••• — "సస్యశ్రీ"

మూడుమాట్లు కత్తిరేసి పంచుకున్న
యిప్పైమాట్లు సీట్లు ఫిరాయించుకున్నా,
దిక్కుమాల్న పేక
ఒక్కనాడూ ముక్క కట్టదు,
ఎక్కిరాదు చెయ్యి —
ఒక్క డీలూ కూలికిట్టదు

పంచిన పదమూడు కార్డ్లు
పట్టుకు చూస్తే
పట్టుమని ఓ పుంజీడేనా
పనికొచ్చే ముక్కలుండవ్

ఒక్క ''నేచురలూ'' లేదూ,
డిక్కు చచ్చినా కాదూ,
పారీదాం పోనీ అంటే
ప్రాణం ఒప్పదు — పాడు!
వెక్కిరిస్తూ ఎదురౌతాయో
వెధవ పిల్లులు మూడు!!

అటు చూస్తే డీ సీ
ఇటు చూస్తే ఏ సీ,
ఆడమంటుంది ఆశ,
పారీమంటుంది పర్సు,
ఆఖరికి ఆడేస్తాను
అటూ యిటూ చూసి

అర్ధ శతాబ్దం నుండీ యీరమ్మీ —
ఆడుతూనే ఉన్నాను,
అనుదినం అందులో చిత్తుగా
ఓడుతూనే ఉన్నాను —
అయినా ఎప్పుడో అప్పుడు
'జాక్‌పాట్' కొట్టకపోను,
అందుకే యింకో రౌండ్
'స్టేక్' పెంచి ఆడుతునాను!!!

## జయప్రదకు అక్కినేని ఆశీస్సు

అగ్రశ్రేణి దర్శకుల యోగ్యతాపత్రాన్ని పొందిన కుమారి జయప్రదను 'దేవుడే దిగివస్తే' శత దినోత్సవ సందర్భంలో అక్కినేని ఆశీర్వదించారు. భావి కాలంలో జయప్రద ప్రథమశ్రేణి నటిగా విరాజిల్లే అవకాశాలున్నాయన్నారు నటసామ్రాట్ అక్కినేని. దీవెన అందుకున్న ప్రతి ఒక్కరూ ప్రగతి సాధించారని చెప్పడం అత్యుక్తి కాదు. అక్కినేనిగారు వచించిన నటులనే జయప్రద భవిష్యత్తులో రాజ్యమేలుతుందని చెప్పడానికి ఆవిడ ప్రస్తుతం నటిస్తున్న చిత్రాలే ఋజువు.

# ★ సినిమా విశేషాలు ★

## అక్కినేనికి క్షేత్రయ్య కలికితురాయి

నటసామ్రాట్ నాగేశ్వరరావు క్షేత్రయ్యగా అద్వితీయంగా నటించారు. నవరసభరితమయిన క్షేత్రయ్య పాత్రకు అక్కినేని పూర్తి న్యాయం చేశారు.

శృంగారం హాస్యం సాత్వికం యొక్క ప్రతిరూపం క్షేత్రయ్య అయితే క్షేత్రయ్యకు తమ సరయిన రూపం అని నాగేశ్వరరావు నిరూపించారు.

అక్కినేని నటనా జీవితంలో క్షేత్రయ్య పాత్ర కలికితురాయి కాగలదు.

'క్షేత్రయ్య'తో బాటు మంజుల, ప్రభ, జయసుధ, అంజలీదేవి, కృష్ణకుమారి, రాజబాబు, కాంతారావు, రావుగోపాలరావు, ధూళిపాళ పాత్రోచితంగా నటించారు.

అంజలీ పిక్చర్స్ కంబైన్స్ వారి యీ భారీ వర్ణ చిత్రం నభూతో నభవిష్యతి కాగలదు. ఆదినారాయణరావుగారి సంగీతం విజయవిహారం చేసిన ఈ చిత్రానికి పి. ఎస్. రావ్ గణనీయమైన కృషి చేశారు.

తారకరామ సంస్థకు 'క్షేత్రయ్య' ధనంతో బాటు పేరు, ప్రతిష్టలను తెచ్చిపెట్టగలదు.

## ప్రభకు గ్లామర్ లేదా?

ఎందుకు లేదు. ఇప్పుడున్న గ్లామర్ తారలకు ఏమాత్రం తీసిపోని అందచందాలు ప్రభకు వున్నాయి.

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్‌లో స్టిల్స్ చూశాను. "జీన్స్" డ్రస్‌లో ప్రభ ఎంతో అందంగా అగుపించింది. మిగతా కాస్ట్యూమ్స్‌లో కూడా ప్రభ సరికొత్త అందాన్ని సంతరించుకున్న విధాన్ని చూశాము.

నటిగా వ్రాయాలంటె ... ఇప్పుడున్న యంగ్ బాచ్‌లో డైలాగు, టైమింగ్, మాడ్యులేషన్ సరిగ్గా ప్రదర్శించగల కౌశలం ప్రభకు వున్నది.

ప్రస్తుతం ప్రభ నటిస్తున్న చిత్రాలు ఆమె భవిష్యత్తును బంగారుమయం చెయ్యగలవు. "పెద్దన్నయ్య, క్షేత్రయ్య, మహాత్ముడు, బంగారు బాట, పద్మజా మూవీస్, వింత ఇల్లు—సంతగోల, కొత్తకాపురం" చిత్రాల్లో ప్రభ వైవిధ్యం వున్న పాత్రలను పోషించడంవల్ల, రాబోయే రోజులు బలేగా వుంటాయి.

ప్రేమమందిరం లో విజయలలిత చంద్రమోహన్



వచ్చు. ఈ పిచ్చివాడికి ఏ తృణమో పణమో ముట్టజెప్పి ఈ గ్రంథాన్ని సంపాదించాలి అనుకొని పుస్తకంలో కాగితాలు తిరగేస్తూ 'ఎంతివ్వమంటావు?' అడిగాను, పిచ్చివాడు ఎంత అడుగుతాడోనని ఒక ప్రక్క భయపడుతూనే.

అంతే! అన్నాడు పిచ్చి చూపులు చూస్తూ వృద్ధుడు.

ఆదే — యీ పుస్తకం ధర! అన్నాను కాస్త వివరించి చెబుతూ.

ఈ పుస్తకానికి ధరా!

ఈసారి ఆశ్చర్యపట్టం నా వంతయింది. నిర్భయంగా అడుగు — పాపం ఎన్నాళ్ళు దాన్ని కష్టపడ దాచావో — నీ ఋణం నా కెందుకు — చెప్పు ఎంతివ్వమంటావో అన్నాను కాస్త డబ్బు ఆశ పెడుతూ.

వృద్ధుడు నిర్లిప్తంగా నవ్వాడు.

విశ్వమానవ కళ్యాణానికి ఉపకరించే ఉద్గ్రంథానికి కూడా ఓ ధర! — మనిషి — మనిషిలో మానవతా యింకా ఎదగలేదు. ఎదుగుతాయేమోనని

## విలువలు

యిన్నాళ్ళుగా ఎదురు చూశాను — ప్రపంచమంతా అపార్థం చేసుకున్నా — కనీసం నా నూరేళ్ళ జీవిత కాలంలో యీ ఉద్గ్రంథాన్ని అర్థమయ్యేట్టు చేసి, మానవాళికి మార్గదర్శకమయ్యే మహా పర్వదినం తెచ్చే ఏ మహావ్యక్తో దీనికోసం రాకపోడని కలలు కన్నాను — కానీ — మనిషి ఎదగలేదు — అతని స్వార్థం అతన్ని విడిచిపోలేదు — నేను ఎదురుచూసిన ఆ పర్వదినం యింకా ఎన్నటికీ రాదు! ఏదో పిచ్చి పిచ్చిగా వాగుతున్నాడు వృద్ధుడు.

నేను ఆ కాగితాల దొంతరను పొదివిపట్టుకొని జేబులోంచి పర్సు తీసి అతని చేతిలో అందులో వున్న డబ్బంతా పెట్టాను. అది ఎంతో నేను లెక్కపెట్టలేదు. పిచ్చివాడు ఆ డబ్బును తీసుకోడేమోనని సంశయించాను. నేను అనుకోనివిధంగా పదులనోట్లు దోసిలిపట్టి తీసుకొని కళ్ళ పెద్దవి చేసి చూశాడు. క్షణంలో అతని ముఖకవళికలు మారాయి. నవ్వు ముఖంలో క్షణంలో రంగులుమారి పిచ్చిగా ఏడ్వటం ప్రారంభించాడు.

చూశావా మోడూ! నీ సదాశయాన్ని — నువ్వు ఈ కాగితాలమీద పెట్టావా — ఇదిగో నీ కాగితాలను వీళ్ళు ఈ కాగితాలరూపంలో విలువ కట్టారు చూడు! చూస్తున్నావా? యిదే మానవత్వం — ఇదే నువ్వు కలలుకన్న మానవత్వం! హా హా! అంటూ అంటూ ఆ నోట్లను ప్రమిదకు అంటించాడు. అవి క్షణంలో భగ్గున మండటం ప్రారంభించాయి. అవి అక్కడ అప్పటికే పడివున్న పాతగుడ్డలకు అంటుకోవటంతో మంట మరో క్షణంలో ఓ చిన్న జ్వాలగా మారింది. ఇక నేను అక్కడ వుండటం క్షేమంకాదని వెనక్కుతిరిగాను వెళదామని! త్రుటిలో నా చేతిలోని కాగితాల దొంతరను లాక్కొని వాటిని చితిలా మండుతున్న మంటల్లోకి విసిరాడు ఆ పిచ్చివాడు.

"ఆ! ఆ! మూర్ఖుడా ఏమిటిది! అంటూ వాటిని మంటలోంచి బయటికి లాగటానికి వ్యర్థప్రయత్నం చేసి — ఆ నిప్పుసెగకు భయపడి బాధగా ఏమీ చేయ లేని నా అసహాయ దశకు నన్ను నేనే నిందించుకోవటం ప్రారంభించాను.

పుస్తకకర్తకి లయకారుడుగా మారే హక్కు వుంది! అంటూ బిగ్గరగా నవ్వటం సాగించాడు ఆ పిచ్చివాడు.